క్లుప్తంగా

వీధి బాలలకు విద్య, వసతి సౌకర్యం



చైల్డ్‌లైన్ వద్ద కౌన్సిలింగ్‌కు హాజరైన వీధి బాలలు, తల్లిదండ్రులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : నగరంలోని చెంచుల కాలనీలో నివశిస్తూ పూసలు, ప్లాస్టిక్ సామగ్రి అమ్ముకుంటూ జీవించే వారి కుటుంబాల్లో తల్లి దండ్రులతో పనిలోకి వెళుతోన్న 15 మంది బాలల్లో 10 మంది బాలికలకు చైల్డ్‌లైన్ ప్రతి నిధులు విద్య, వసతి సౌకర్యం కల్పించారు. చైల్డ్‌లైన్ నెంబర్ 1098కి అంగన్‌వాడీ టీచర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో చైల్డ్‌లైన్ డైరెక్టర్ ఫాదర్ టి.ఇమ్మానియేల్ ఆదేశాల మేరకు సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని పిల్లల తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పిల్లలో భిక్షాటన చేయించడం నేరమని వివరించి, వారి సమ్మతితో పిల్లలకు వసతి సౌకర్యం కల్పించారు. వారి ని ద్వారకాతిరుమ సత్యసాయి ట్రస్ట్‌లో చేర్పినట్లు చైల్డ్‌లైన్ ఇన్‌చార్జి ఎస్.కృపానందం తెలిపారు.

వైఎస్సార్ బీమా రూ.2 లక్షలు అందజేత



బాధితులకు చెక్కు అందిస్తున్న కార్పొరేటర్ రాము

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ బీమా పథకం ద్వారా పేద కుటుంబాలను ఆదుకుంటున్నారని కార్పొరేటర్ తంగెళ్ల రాము కొనియాడారు. శనివారం 15 డివిజన్‌లో వైఎస్సార్ బీమా పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల మృతి చెందిన కొండూరు గంగాధర్‌రావు, దిమ్మెట బాలాజీ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకం ద్వారా రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు వైఎస్సార్ బీమా పేదలకు ఎంతో దన్నుగా నిలిచిందన్నారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని గ్రామాలు

ద్వారకాతిరుమల : మండలంలోని దేవినేనివారిగూడెం, రామన్నగూడెం, హెచ్.లింగపాలెం, తిమ్మాపురం, మెట్టగూడెం గ్రామాలకు ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ నరసింహ స్వామి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వెంకటకృష్ణాపురంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి, దేవినేనివారిగూడెం లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ వరకు నూతనంగా 33 కేవీ ఫీడర్‌ను వేస్తున్నట్లు చెప్పారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శనీయం

41వ డివిజన్ ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మదిలో నుంచి పుట్టిన సచివాలయం, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శనీయంగా మారిందని, ఇతర రాష్ట్రాల్లో సైతం వలంటీర్ వ్యవస్థను ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు నగరంలో 68వ రోజు శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలోని 41వ డివిజన్ 17వ సచివాలయం చోడిదిబ్బ ప్రాంతంలో ఎమ్మెల్యే పాదయాత్రగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్పొరేటర్ ఈదుపల్లి కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పవన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి పార్టీ నాయకులు, మహిళలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయా, అవ్వాతాతలకు నిర్దేశిత సమయానికే పింఛన్ అందుతుందా ? లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఏవైనా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ దేశంలోనే ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను రూపొందించి, వలంటీర్ వ్యవస్థతో ప్రతి ఇంటికీ పాలనను చేరువ చేసిన ఘనత సీఎం



41వ డివిజన్‌లో దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలకు ఈ వ్యవస్థతో ఉత్తమ సేవలు అందుతున్నాయని, గతంలో అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే దుస్థితికి చెక్ పెట్టినట్లు అయ్యిందన్నారు. అర్హతున్న ప్రతి వ్యక్తికీ ప్రభుత్వం పథకాలను అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారని తెలిపారు. రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమాన్ని చేరువచేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ మంచెం మైబాబు, డైరెక్టర్లు కోరాడ బాబు, మేతర సురేష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే నాని

మధ్యాహ్నపు బలరాం, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, కార్పొరేటర్లు నున్న స్వాతిశ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, జనపరెడ్డి రాజేశ్వరి, అర్జి సత్యవతి, తుమరాడ స్రవంతి, భీమవరపు హేమసుందరీ, పొలిమేర దాసు, కలవకొల్లు సాంబ, జయకర్, లీగల్‌సెల్ నాయకులు ప్రత్తిపాటి తంబి, చేనేత సొసైటీ చైర్మన్ కొల్లిపాక సురేష్, ఏలూరు కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ సెక్రటరీ సంపంగి జగదీష్ తదితరులు ఉన్నారు.

బాధితులకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్

ఏలూరు టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తూ తానున్నానంటూ ఎమ్మెల్యే ఆళ్ల నాని భరోసా కల్పిస్తున్నారు. ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏడుగురు అనారోగ్య బాధితులకు రూ.11 లక్షల 50 వేల సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. ఇటీవల ఏలూరు నగరంలో 46వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నానిని కలిసి తన బాధను చెప్పుకున్న పొదలపు సుబ్బారావు అనే వ్యక్తికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సుబ్బారావుకు ఎమ్మెల్యే నాని అందజేశారు. తుంటి మార్పిడి శస్త్ర చికిత్స జరిగిందని, తనను ఆదుకోవాలంటూ ఎమ్మెల్యేను కోరగా రూ.80 వేలు ఆర్థిక సాయం చెక్కుగా అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ప్రతి పేదవానికీ విద్య, వైద్యం, గూడు కల్పించే బాధ్యతను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారని, ఖరీదైన వైద్యాన్ని సైతం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా అందిస్తూ ఆరోగ్య భరోసా కల్పించారని తెలిపారు. ఆరోగ్యశ్రీలో 3 వేలకు పైగా రోగాలకు రూపాయి ఖర్చు లేకుండా వైద్యం, శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, సుధీర్ బాబు, ఏఎంసీ చైర్మన్ చిరంజీవి, పార్టీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, కోఆప్షన్ సభ్యులు మున్నుల జాన్‌గురునాథ్, ఎస్ఎంఆర్ పెదబాబు, మైనార్టీ నాయకులు రియాజ్ ఆలీఖాన్, కార్పొరేటర్లు యర్రంశెట్టి సుమన్, నాయకులు పులవర్తి సిరాజ్, నున్న కిషోర్ తదితరులు ఉన్నారు.

పాస్టర్లకు అండగా సీఎం జగన్



ఎమ్మెల్యే నానిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పాస్టర్స్

ఏలూరు టౌన్: రాష్ట్రంలోని పాస్టర్లకు రూ.5వేల గౌరవ వేతనం అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారికి అండగా నిలిచారని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని పాస్టర్ల సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందువరుసలో ఉంటున్న పాస్టర్ల సంక్షేమానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తూ అండగా నిలవాలని కోరుతూ ఎమ్మెల్యే నానికి ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాస్టర్ జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని మాట్లాడుతూ రాష్ట్రంలో పాస్టర్ల సంక్షేమం కోసం ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల జీవనానికి భరోసా కల్పించేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. మీరంతా సీఎం వైఎస్ జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ నాయకులు, పలువురు పాస్టర్లు ఉన్నారు.

అబ్బుర పరిచిన కూచిపూడి నృత్యాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విష్ణు సహస్రనామ పారాయణ చేసి స్వామి నిత్య హోమాలు, నిత్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం ఆలయంలో నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. సాయంత్రం తొలుత నగరానికి చెందిన సి.రేహజ్ఞ, ఐ.సాయి నవ్యశ్రీ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు అబ్బుర పరిచాయి. వివిధ త్యాగరాజ, అన్నమయ్య కీర్తనలకు చిన్నారులు లయ బద్ధంగా హావభావయుక్తంగా నృత్యాలు ప్రదర్శించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం శ్రీనివాస మంగాపురం వశిష్ఠాశమ లలితా పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి శంకరాచార్య విరచిత సాధన పంచకం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. రాత్రి 7.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన సీహెచ్ సంయుక్త బృందం నిర్వహించిన భక్తి సంగీత విభావరి వీనుల విందు చేసింది. ఆలయ అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఆంద్ర రవిశంకర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



చిన్నారుల కూచిపూడి నృత్య విన్యాసాలు

11న ఏలూరులో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్

ఏలూరు (టూటౌన్): డీవైఎఫ్ఐ సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 11న ఏలూరులో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి పి.శివశంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, ఐద్వా నగర కార్యదర్శి పి.వెంకట రమణ, బాల సంఘం నగర కన్వీనర్ కె.రాకేష్‌లు మాట్లాడారు. సంక్రాంతి సందర్భంగా ఏలూరులో ఏటా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జూదం, కోడిపందేలకు ప్రత్యామ్నాయంగా డీవైఎఫ్ఐ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, బాల సంఘం వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏలూరులో ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో భాగంగా జిల్లా స్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్‌ను 11న స్థానిక పవరుపేటలోని ఉద్దరాజు రామం భవనంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 94900 98557, 88859 00618, 8500 143840లో సంప్రదించాలని వారు కోరారు.



సమావేశంలో సంక్రాంతి ఆటల పోటీల వివరాలను వెల్లడిస్తున్న నాయకులు

చిన్నారులకు వినికిడి పరికరాలు

ఏలూరు టౌన్: సమాజంలో ఆదరణలేని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. ఏలూరు దొండపాడులోని పరివర్తన్ చెవిటి, మూగ పాఠశాలలోని చిన్నారులకు పోలవరం డీఎస్పీ లతాకుమారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన 12 వినికిడి యంత్రాలను ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ చేతులమీదుగా అందజేశారు. పరివర్తన్ చిన్నారులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. పరివర్తన్ యాజమాన్యం సామాజిక సేవలను ఆయన అభినందించారు. వినికిడి ఉపకరణాలను పంపిణీ చేయటం ఆనందంగా ఉందని ఎస్పీ అభిప్రాయపడ్డారు. చిన్నరులకు ఎప్పుడూ తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పరివర్తన్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ శేఖర్, ఏలూరు ఇన్‌చార్జి డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు, ఎస్బీ సీఐ వి.రవికుమార్, డీసీఆర్బీ సీఐ ఎం.సుబ్బారావు, ఏఆర్ డీఎస్పీ కృష్ణంరాజు, వన్ టౌన్ సీఐ ఆదిప్రసాద్, టూటౌన్ సీఐ చంద్రశేఖర్, త్రీటౌన్ సీఐ కేవీఎస్ వరప్రసాద్, ఆర్ఐ కృష్ణంరాజు, హోంగార్డు ఆర్ఐ ఎం.రాజా తదితరులు ఉన్నారు.



పరివర్తన్ చిన్నారులకు వినికిడి పరికరాలను అందజేసిన ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	16	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	46	చిక్కుడు కాయలు	44
వంకాయలు (కాంతులు)	52	చామదుంపలు	68
వంకాయలు (తెలుపు)	24	ములక్కాడలు	10-12
బెండకాయలు	54	కంద	32
పచ్చిమిర్చి	32	బీట్‌రూట్	36
కాకర కాయలు	34-38	కీరా దోస	50
బీరకాయలు	32	ఫ్రెంచ్‌బీన్స్	56
బీరకాయలు (పందిరి)	44	అల్లం	60
క్యాబేజీ	16	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	26	పాలకూర	10
దొండకాయలు	44	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	06
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	40	బఠాణి	56
ఆనబకాయ (1)	20-25	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	24-36

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	26
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	30
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	21
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	38

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	13
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	17
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	19
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	15
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	15
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	30
ఏలూరు -తిరుపతి	16.00	4830	34
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	28
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33

శ్రీవారి పథకాలకు రూ.2 లక్షల విరాళం

ద్వారకాతిరుమల : శ్రీవారి పథకాలకు ఇద్దరు భక్తులు వేరువేరుగా శనివారం రూ. 2,00,232 ను విరాళంగా అందజేశారు. అందులో భాగంగా తాడేపల్లిగూడెంకు చెందిన ద్వారకాతిరుమల గార్లిక్ యజమాని నిత్యాన్నదాన పథకానికి ఎం.గంగరాజు పేరున రూ. 1,00,116ను, అలాగే హైదరాబాద్‌కు చెందిన ఇంకొల్లు సాయి వీణాధారి గోసంరక్షణ పథకానికి రూ.1,00,116 ను ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ ఏఈఓ ఆర్.లక్ష్మణస్వామి విరాళం బాండ్ పత్రాలను అందించారు.

శ్రీవారి ఆలయ ఉద్యోగుల ఆర్థిక సాయం

ద్వారకాతిరుమల : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందిన శ్రీవారి గోసంరక్షణశాల పశువైద్యుడు జి.శ్రీనివాస్ కుటుంబానికి దేవస్థానం పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు రూ.2.10 లక్షల ఆర్థిక సాయం ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు చేతుల మీదుగా మృతుడు తండ్రి వెంకటేశ్వరరావుకు అందజేశారు. ఈఓ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డీవీ భాస్కర్ ఉన్నారు.

20 మంది బైండోవర్

దెందులూరు: కోడిపందేలు, పేకాట వంటి జూదాలను అరికట్టేందుకు ముందస్తుగా దెందులూరు ఎస్సై ఐ.వీర్రాజు ఆదేశాల మేరకు పలువురిని బైండోవర్ చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ రాము అన్నారు. శనివారం దెందులూరు తహసీల్దార్ కోర్టులో 20 మందిని ముందస్తుగా తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య సమక్షంలో బైండోవర్ చేశారు. తహసీల్దార్‌కు పూచీకత్తులు ఇవ్వడంతో వారికి సూచనలు ఇచ్చి పంపించినట్లు ఎస్సై తెలిపారు.

జోగిరాజు కుటుంబానికి పరామర్శ



జోగిరాజు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నాని, నాయకులు బలరాం

ఏలూరు టౌన్: ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల జోగిరాజు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని శనివారం నగరంలోని జోగిరాజు స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో తనకు ఉన్న రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకోవటంతోపాటు, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే నానితోపాటు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, ఏపీ మెడికల్ కౌన్సిల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ దిరిశాల వరప్రసాద్, డిప్యూటీ మేయర్ గుడిదేశి, కార్పొరేటర్ ప్రవీణ్ ఉన్నారు.

రక్తహీనత రహిత సమాజ స్థాపన కృషి

భీమడోలు: రక్తహీనత రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా సచివాలయాల శాఖ సామాజిక ప్రవర్తనా మార్పు సమాచార విభాగం కోఆర్డినేటర్ టీఎస్ స్నేహన్ అన్నారు. భీమడోలు వైఎస్సార్ క్రాంతి పథం, డీఆర్‌డీఏ, సచివాలయాల సామాజిక ప్రవర్తనా మార్పు విభాగాల సంయుక్తంగా శనివారం అంగన్‌వాడీ కేంద్రాలు, సచివాలయాలల్లో రక్త హీనతపై మహిళలు, బాలికలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా అందుతున్న వైద్య సేవలపై ఆయన సిబ్బంది, తల్లుల నుంచి వివరాలు సేకరించారు. పోలసానిపల్లి, భీమడోలులోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పోలసానిపల్లి సచివాలయం వద్ద సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. పోలసానిపల్లి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన అక్కడ ఎక్కువ మంది చిన్నారులు హాజరు కావడంపై సంతృప్తి వ్యక్తం చేసారు. అంగన్‌వాడీ కార్యకర్త కేవీ అంజలిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో బాలల కోసం ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేసి బాలలందరి వివరాలను నమోదు చేయాలన్నారు. ఎంపీడీవో జీఎల్ఎస్ రాఘవన్ గుండుగొలనులోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. సంబంధిత సిబ్బంది తగు సూచనలందించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీఎం పి.సురేష్‌కుమార్, క్లస్టర్ కోఆర్డినేటర్ సీత, ఎంఎల్‌హెచ్‌పీ రాణికుమారి, వీఆర్వో డి.సింహాచలం, వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

